**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 2 జూన్ 2025 పేజీలు : 4 వెల : 2.00


## ఉక్రెయిన్ పై రష్యా భీకర దాడులు...



రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలై మూడేళ్లు అవుతోంది. ఈ మూడేళ్లలో ఇదే అతి పెద్ద దాడి అని ఉక్రెయిన్ తెలిపింది. ఆదివారం ఒక్కరోజే రష్యా తమపై 472 డ్రోన్లు ప్రయోగించిందని ఉక్రెయిన్ వైమానిక దళం ఆదివారం తెలిపింది. ఉక్రెయిన్ మీదుగా 472 డ్రోన్లను ప్రయోగించింది. డ్రోన్ల దాడితో పాటు రష్యా దళాలు ఏడు క్షిపణులను కూడా ప్రయోగించాయి అని ఉక్రెయిన్ వైమానిక దళం వెల్లడించింది. సోమవారం రష్యాతో కొత్త రౌండ్ ప్రత్యక్ష శాంతి చర్చల కోసం ఉక్రెయిన్ ఒక ప్రతినిధి బృందాన్ని ఇస్తాంబుల్‌కు పంపుతుందని యుక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్ స్కీ తెలిపారు. "మా స్వాతంత్ర్యాన్ని, మా దేశాన్ని, మా ప్రజలను రక్షించుకోవడానికి మేము అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము" అని జెలెన్ స్కీ చెప్పారు.ఆదివారం ఉదయం యుక్రెయిన్ సైన్యం ఒక సైనిక యూనిట్‌ను తాకింది. ఉక్రెయిన్ సైన్యం ఒక సైనిక శిక్షణా యూనిట్‌పై రష్యా క్షిపణి దాడిలో కనీసం 12 మంది ఉక్రెయిన్ సర్వీస్ సభ్యులు మరణించారని మరియు 60 మందికి పైగా గాయపడ్డారని తెలిపింది.యుక్రెయిన్ సైనిక శిక్షణ కేంద్రంపై రష్యా క్షిపణి దాడులు చేసింది. రష్యా జరిపిన దాడిలో 12మంది మృతి చెందారు. 60 మందికిపైగా గాయపడ్డాడు. యుక్రెయిన్ పై రష్యా ఏకంగా 472 డ్రోన్లను ప్రయోగించిందని.. వాటిలో 385 డ్రోన్లను అడ్డుకున్నట్లు యుక్రెయిన్ తెలిపింది.

## రాజీవ్ యువ వికాసం స్కీమ్

### రుణాల పంపిణీకి సర్వం సిద్ధం..!




తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమ్లో భాగంగా జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్దిదారులకు రుణ మంజూరు పత్రాలను అందించనున్నారు.శిక్షణ జూన్ 10 నుంచి 15 వరకు, యూనిట్ల గ్రౌండింగ్ జూన్ 15 నుంచి ప్రారంభం కానుంది.లబ్ధిదారుల తుది జాబితా బ్యాంకుల నుంచి వచ్చి, ఇన్‌చార్జ్ మంత్రుల ఆమోదంతో కలెక్టర్లకు చేరినట్టు ఎస్సీ వెల్ఫేర్ అధికారులు తెలిపారు. మొదటి దశలో రూ.50,000, రూ. లక్ష వరకు రుణాలకు అర్హత సాధించిన లక్ష మందికి రుణ మంజూరు పత్రాలు అందించనున్నారు.ఈ ఏడాది స్కీమ్ కింద 5 లక్షల మందికి మొత్తం బడ్జెట్ రూ.6,000 కోట్లతో లబ్ధిచేకూరనుంది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మే 27న ముగియనుంది. ఈ పథకానికి నాలుగు రకాల రుణాల కేటగిరీలకు మొత్తం 16.22 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల రుణాలకు అత్యధికంగా 12 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి.

## తెలంగాణ రాష్ట్రంలో 91.83

### లక్షలకు చేరిన రేషన్‌కార్డులు...




తెలంగాణ రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో 2.83 కోట్ల మంది లబ్ధిదారులు ఉండగా.. తాజాగా వారి సంఖ్య 3.10 కోట్లకు చేరింది. కాంగ్రెస్ సర్కారు హయాంలో రేషన్ లబ్ధి దారుల ఎంపిక కోసం చేపట్టిన ప్రక్రియ ద్వారా కేవలం మూడు నెలల కాలంలోనే 27లక్షల మందికి పైగా కొత్తగా అర్హత సాధించారు. అదే విధంగా రేషన్ కార్డులు గతంలో కంటే మరో 2లక్షలు పెరిగాయి. దీంతో రాష్ట్రంలో కార్డుల సంఖ్య 91.83 లక్షలకు చేరింది. జూన్ నెలలోనే ఒకే దఫాలో మూడు నెలలకు సంబంధించిన 18 కిలోల సన్నబియ్యం ఒక్కో రేషన్?లబ్ధిదారుకు అందనున్నాయి. దీంతో కొత్త లబ్ధిదారుల్లో నూతనోత్సాహం నెలకొంది.పెండింగ్ దరఖాస్తులు క్లియర్...గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన లక్షలాది అప్లికేషన్లను సైతం ప్రజా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లపాటు కొత్త రేషన్ కార్డుల ఎంపికను నిర్లక్ష్యం చేయడంతో దరఖాస్తులు భారీగా పేరుకుపోయాయి. దీంతో కాంగ్రెస్ సర్కారు మార్పులు చేర్పులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దాదాపు 20 లక్షల అప్లికేషన్లపై ఫీల్డ్ లేవల్‌లో వెరిఫికేషన్ చేపట్టింది. వెరిఫికేషన్ పూర్తి చేసుకుని అప్రూవల్ అయిన అప్లికేషన్లలో మార్పులకు చేర్పులకు సంబంధించి 18లక్షల మంది లబ్ధిదారులకు కొత్తగా రేషన్‌కు అర్హత సాధించారు. పెండింగ్ దరఖాస్తుల్లో 90శాతం మందికి లబ్ధి జరిగింది. దీంతో గత ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్‌లకు మోక్షం లభించినట్లయింది. ఇది కొత్త ప్రజా ప్రభుత్వం సాధించిన ఘనత అని సివిల్ సప్లయ్స్ వర్గాలు చెబుతున్నాయి.

## రెస్టారెంట్ లో కుళ్లిన మాంసంతో బిర్యానీలు




కొత్తగూడెంలోని రైస్ గ్రాండ్ రెస్టారెంట్ లో కుళ్లిన మాంసంతో బిర్యానీలు చేస్తున్నారనే కంప్లైంట్‌తో తనిఖీలు చేసి రెస్టారెంట్‌కు రూ.5 వేల జరిమానా విధించినట్లు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసర్లు తెలిపారు. మున్సిపల్ ఆఫీసర్లు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రామవరం ప్రాంతానికి చెందిన ఓ యువతి రైస్ గ్రాండ్ రెస్టారెంట్‌లో బిర్యానీ తెచ్చుకుంది. బిర్యాని నుంచి కుళ్లిన వాసన రావడంతో బాధితులు రెస్టారెంట్? యజమానులను అడగ్గా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు.వారు ఇచ్చిన కంప్లైంట్‌తో రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించగా కుళ్లిన మాంసంతో చేసినట్లు తేలడంతో రూ. 5 వేలు ఫైన్ వేసినట్టు పేర్కొన్నారు. కుళ్లిన మాంసంతో బిర్యానీ తయారు చేసి అమ్మకాలు సాగిస్తున్న రైస్ గ్రాండ్ రెస్టారెంట్ ను సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

MINISTRY OF NEW AND RENEWABLE ENERGY
సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన
తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్
ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...
SOLAR HOME
కార్తీకేయ సోలార్ పవర్
సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి
ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచతి సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.
ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT
V-GUARD
TATA POWER SOLAROOF
adani Solar
PREMIER SOLAR
3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది
1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-
EMI ఆప్షన్ అందుబాటులో ఉంది
SBI
Union Bank of India
TGB
Prime Minister Surya Ghar Yojana Scheme


| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## క్రీడలు మానస ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయి...



**-మెదక్ మాజీ ఎమ్మెల్యే వద్మాదేవేందర్ రెడ్డి...**
**-చిన్న శంకరంపేట...**
**జూన్ 1 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యానికి, స్నేహ సంబంధాలు పెంపొందించుకోవడానికి, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని, మెదక్ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు, చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో శాలిపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఆమె చేతుల మీదుగా బహుమతులు అందజేశారు, ఫైనల్ మ్యాచ్లో జి ఆర్ వారియర్స్ మరియు విక్టరీ వైపర్స్ రెండు జట్టు తలపడగా జి ఆర్ వారియర్స్ విజేతగా నిలువగా విక్టరీ వేపర్స్, రన్నర్ గా నిలిచింది, గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతిని జి ఆర్ వారియర్స్ కు 25వేల నగదు తో పాటు ట్రోఫీని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యానికి, స్నేహ సంబంధాలు పెంపొందించుకోవడానికి, ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు, గ్రామాలలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తే యువకులలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు, యువకులంతా కూడా కలిసికట్టుగా ఉండేందుకు క్రీడలు చాలా అవసరమని ఆమె సూచించారు, క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని ఓడిపోయిన క్రీడాకారులు నిరాశ నిస్పృహలకు గురికాకుండా మళ్లీ జరిగే క్రీడల్లో గెలుపొందేందుకు కృషి చేయాలని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ పోచయ్య, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి యాదవ్, నరేష్,అత్తెల్లి నాగరాజు, పోతరాజు రాజు, రాజ్ కుమార్, గోపాల్ నాయక్, నాగరాజు, గురుపాదం, వేణు, శ్యాం కుమార్, రవి గౌడ్, శశికాంత్, రవి తదితరులు పాల్గొన్నారు,

## ఎల్కతుర్తిలో రోడ్డు ప్రమాదం...



**ఎల్కతుర్తి, జూన్ 1( మన వార్త ప్రతినిధి)**
హనుమకొండ జిల్లా ఎల్కసమీపంలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఎల్కతుర్తిలోని ఎస్బీఐ బ్యాంకు ఎదురుగా జరిగిన ఈ ప్రమాదంలో ఎరుకల (లోకిని) సమ్మయ్య అనే వ్యక్తిని కారు ఢీకొట్టింది. సమ్మయ్య ఎల్కతుర్తి గ్రామ నివాసి, ప్రమాద స్థలం వద్ద అక్కడికక్కడే మరణించాడు. ఈ సంఘటన మధ్యాహ్నం 3:20 గంటల సమయంలో చోటు చేసుకుంది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో సమ్మయ్య స్పాట్లోనే మృతి చెందారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఎం ఎం పి ఎల్ సీజన్ - 3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**మల్యాల, జూన్ 01(మన వార్త ప్రతినిధి)**
మల్యాల ఎక్స్ రోడ్డు వద్ద పొన్నం మనోజ్ గౌడ్ స్మారకార్థం ఎం ఎం పి ఎల్ సీజన్ 3 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం ప్రారంభించారు. సైనిక్ దళ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ను మొదట మనోజ్ గౌడ్ కు నివాళిగా స్థానిక అంగడి బజార్ నుండి మల్యాల ఎక్స్ రోడ్ వరకు పెద్ద ఎత్తున యువత బైకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం టోర్నమెంట్ను ప్రారంభించారు. మొత్తం 10 జట్లు ఈ టోర్నమెంట్లో తలపడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ప్రైజ్ మనీతో పాటు, కప్పును అందించనున్నారు. ఈ కార్యక్రమంలో సైనిక్ దళ్ యూత్ ఆర్గనైజర్స్, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, బోట్ల ప్రసాద్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ఉత్తమ విద్యార్థిని శార్వాణికి సత్కారం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 1 (మన వార్తా ప్రతినిధి )** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉత్తమ విద్యార్థిని శార్వాణి ని శాలువాతో సత్కరించారు. కొత్తగూడెం రామవరం 2 ఇంక్లైన్ వ్యాస్తవ్యులు, బీఆర్ఎస్ కు చెందిన తమ్మిశెట్టి అశోక్-నాగమణి దంపతుల కూతురు శార్వాణి ఇంటర్మీడియట్ ఏంపీసీ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. కాగా, అశోక్ తన కూతురు శార్వాణిని వెంట తీసుకుని విద్యానగర్ వార్డ్ మెంబర్, ఆప్తమిత్రుడు గజ్జెల కృష్ణమూర్తితో పాటు ఎంపీ రవిచంద్రను ఆదివారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శార్వాణి సాధించిన మార్కుల గురించి ఎంపీ రవిచంద్ర తెలుసుకుని ఆమెను హృదయపూర్వకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఆ తర్వాత అశోక్, కృష్ణమూర్తిలు ఎంపీ వద్దిరాజును శాలువాతో సన్మానించారు.

## రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం



**వేములవాడ జూన్ 01 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన సాసాల సాగర్ జన్మదిన సందర్భంగా పేదలకు అన్నార్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాజన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మీ పుట్టినరోజు వేడుకలను రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించడం ద్వారా పేదలకు అన్నార్తులకు ఆకలి తీర్చిన వారు అవుతారని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.

## సువిశాలమైన రాజన్న ఆలయా నూతన గోశాల నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలి..



**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి సూచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...**
**వేములవాడ , జూన్ 01 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన రాజన్న కోడెల సంరక్షణ కోసం అత్యాధునిక వసతులతో,సువిశాలమైన నూతన గోశాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేపట్టాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి,అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇటీవల ఖతార్ పర్యటనలో భాగంగా తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని రాష్ట్రనికి తిరిగి వచ్చిన నేపథ్యంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల 200 కోట్లతో వేములవాడ నియోజకవర్గనికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరి చేయడం పట్ల, ఇటీవల ఏఐసీసీ ప్రకటించిన కమిటీల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ,డిలీమిటేషన్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృత్ణతలు తెలపడం జరిగింది. ఖతార్ పర్యటన వివరాలను ముఖ్యమంత్రి కి వివరించడం జరిగింది. రాజన్న ఆలయంలో జరగబోవు అభివృద్ధి,గోశాలలో జరుగుతున్న పలు అంశాలపై ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోశాలలోని కోడెలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని, అత్యాధునిక వసతులతో సువిశాలమైన స్థలంలో నూతన గోశాల నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని వారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు..కోడెలు మృతి చెందడం బాధాకరం,ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా,కోడెలు అనారోగ్య బారిన పడకుండా ప్రభుత్వం తరుపున,ఆలయం తరుపున తగు జాగ్రత్తల తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

## రాజన్న కోడెల మృతికి కారణమైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి



**-వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు....**
**వేములవాడ జూన్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ రాజన్న ఆలయ గోశాల నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడం ద్వారా కోడెలు పిట్టల రాలిపోయాయని ఇందుకు కారణమైన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా చీమ చిటిక్కుమన్న మాట్లాడే స్థానిక శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ కోడెల మృత్యువాత పడుతున్న ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ఆరు మాసాల క్రితం మంత్రి కొండా సురేఖ ఇచ్చిన సిఫారసు లేఖతో ఒకరికి 60 కోడేలు కేటాయించడం ద్వారా ఈ పంపిణీ ఆగిపోయిన విషయం తెలిసిందే అని చెప్పారు. తెలంగాణలోనే ఇంట్లో శుభకార్యం జరిగిన ముందుగా రాజన్నకు మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీలో భాగంగా ప్రతినిత్యం స్వామివారికి కోడెలు సమర్పిస్తున్నారని తెలిపారు. మరో వైపు గుడి బంద్ చేస్తారన్న ప్రచారంలో భాగంగా భక్తులు ప్రతినిత్యం వేలాదిగా తరలివస్తూ అత్యంత ప్రీతిపాత్రమైన స్వామివారికి నిజకోడెను కూడా భక్తులు సమర్పించుకుంటున్నారని తెలిపారు. ఆరు మాసాలుగా కోడెల పంపిణీ ప్రక్రియ నిలిచిపోగా, దీంతో తిప్పాపూర్ గోశాలలో కేవలం 500 కోడెలు మాత్రమే ఉంచే స్థలంలో 1200 కు పైగా కోడెలను ఉంచడం ద్వారా అనారోగ్యం బారిన పడి సరియైన ఆహారం అందక మృత్యువాత పడుతున్నాయన్నారు. సాక్షాత్తు పశు వైద్యాధికారులే నిర్ధారించడం దురదృష్టకరమన్నారు. స్వామివారికి అత్యంత ప్రతిపాత్రమైన కోడె ముక్కు ద్వారా సాలిన 22 కోట్ల ఆదాయం వస్తుండగా కనీసం వాటికి ఆహారం పెట్టలేని దుస్థితిలో రాజన్న ఆలయ అధికారులు ఈ ప్రభుత్వం ఉండడం దురదృష్టకరం అన్నారు. రాజస్థాన్ ప్రాంతంలో 2వేల ఎకరాల్లో 1లక్ష 50 వేల కోడెలను సంరక్షిస్తున్నారని అక్కడిలాంటి ప్రదేశాలకు వెళ్లి అధ్యాయనం చేసి కాపాడాలని సూచించారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, క్రాంతి కుమార్, రామతీర్థపు రాజు, నరాల శేఖర్, సిరిగి రామచందర్, నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, ముద్ర కోల వెంకటేశం, నరాల దేవేందర్, నీలం శేఖర్, మల్లేశం, రాజు, పోతు అనిల్, సందీప్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ కోసం కొట్లాడినోడు కేసీఆర్



**-కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని తెగించినోడు మా నాయకుడు**
**హనుమకొండ జూన్01(మనవార్త ప్రతినిధి):**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీకేసీఆర్,తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఫలితమే స్వరాష్ట్రం. కేసీఆర్ది తెలంగాణ ప్రజలది పేగుబంధం విడదీయలేని అనుబంధం సకల జనులను ఏకం చేసి గమ్యాన్ని ముద్దాడిన మహానాయకుడు కేసీఆర్ 14 ఏండ్ల పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పోరాడిన యోధుడు కేసీఆర్ సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో దేశంలోనే అగ్రభాగన నిలిపిన గొప్ప పరిపాలన దక్షుడు కేసీఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇచ్చింది. కానీ ఈ 18 నెలల కాలంలో ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదు. కాంగ్రెస్ హామీలు అన్ని అమలు చేసే వరకు పోరాడుతాం. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోంది. తెలంగాణకు ద్రోహం చేసింది, దగా చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రజలందరు ఇప్పుడు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు గాంధీ, అంబేద్కర్ మార్గాల్లో నాడు ఉద్యమాన్ని, ఆ తరువాత ప్రభుత్వాన్ని కేసీఆర్ నడిపారు. కేసీఆర్ హయాంలో సంక్షేమం - అభివృద్ధి రెండే జెండాగా ముందుకుపోవడం జరిగింది. బీజేపీ పార్టీ తెలంగాణకు తీరని అన్యాయం చేసింది. బీజేపీ 10 ఏండ్ల పాలనలో ఏ నాడు ప్రత్యేక నిధులు మంజూరు చేసిన పాపాన పోలదు. తెలంగాణను దగా చేస్తున్న పార్టీ బీజేపీ పార్టీ. విభజన చట్టంలోని హామీలను కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేయకుండా తుంగలో తొక్కింది. 8 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణకు తెచ్చిన నిధులు ఏమీ లేవు. కాంగ్రెస్, బీజేపీ పార్టీ లు తెలంగాణ ప్రజలను మోసం చేశాయి, దగా చేశాయి. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, ఇమ్మడి లోహిత రాజు, నల్లా స్వరూప రాణి రెడ్డి, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు పత్తి సంపత్ రెడ్డి, వీరేందర్, పుల్లయ్య, నవీన్, యాకుబ్, రఘు, చాగంటి రమేష్, బచ్చు అనిల్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత విశ్వబ్రాహ్మణ జాతీని అవమాన పరచడం బాధాకరం



**-పాత్రికేయుల సమావేశంలో విశ్వబ్రాహ్మణ గ్రామ శాఖ అధ్యక్షులు హన్మయ్య చారి...**
**చందుర్తి జూన్ 01 ( మన వార్త ప్రతినిధి )**
తెలంగాణ సిద్ధాత్త కర్త ప్రొపెసర్ జయశంకర్ పై ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ కవిత అవమానంగా మాట్లాడటం చాలా బాధాకరం అని ఆమె మాట్లాడిన మాటలు తెలంగాణ విశ్వబ్రాహ్మణ జాతీని కించపరిచే విధంగా ఉన్నాయని ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశం లో చందుర్తి విశ్వబ్రాహ్మణ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుముల హన్మయ్య చారి అన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ పెట్టి తను మాట్లాడిన మాటలను యావత్ తెలంగాణ విశ్వబ్రాహ్మణలు ముక్తకంటం తో ఖండిస్తున్నారని ఆమె మాట్లాడిన మాటలతో విశ్వబ్రాహ్మణ జాతిని అవమానపరిచిందని ఆయన మండిపడ్డారు, తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ నే అవమానించడం సరికాదన్నారు,జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారుఅని అయన 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారుఅని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో మీ తండ్రి కె. చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి అయన ఉన్నారు,అని అది మరిచి మాట్లాడడం మీకు తగదుఅన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారుఅని తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎవరు ఎక్కడ ఉండి పనిచేశారో, చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని అన్నారు, యావత్ తెలంగాణ విశ్వబ్రాహ్మణ జాతిని మీరు అవమానించారు, విశ్వబ్రాహ్మణ సోదరులు తెలంగాణ సాధన కోసంఎవరెవరు ఆత్మ బలిదానాలు చేశారో చరిత్ర చూసి మాట్లాడాలి అని అన్నారు, తెలంగాణ జాతిపిత కెసిఆర్ కాదు, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉప అధ్యక్షులు బ్రహ్మాచారి, కోశాధికారి విష్ణు, శ్రీకాంత్, బ్రహ్మాచారి, రఘురాం విశ్వబ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

## నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల..



**-లి ప్రణవ్ బాబు...**
**-లిఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ...**
**-జమ్మికుంట, జూన్ 01( మన వార్త ప్రతినిధి):**

పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పేదలకు పంచుతుంటే వారి నుండి అనూహ్య స్పందన వస్తుందని,పేదవారి సొంతింటి కల గతంలో కాంగ్రెస్ పార్టీతో సాధ్యమైందని మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరుస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం జమ్మికుంట పట్టణ పరిధిలోని 24,19,1,2 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.లబ్దిదారులకు పట్టాలు ఇస్తున్న క్రమంలో వారు కొంత భావోద్వేగానికి లోనయ్యారు.పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు మాత్రమే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని,మళ్ళీ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని,చేసేదే చెప్తుందని సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకునే నాయకులు నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విడతల వారిగా అర్హులైన ప్రతి లబ్దిదారులకు పథకాలు అందజేస్తామని,రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్,సన్న బియ్యం,ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటి సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**జమ్మికుంట, జూన్ 01( మన వార్త ప్రతినిధి):**

2001-02 ప్రభుత్వ పాఠశాల జమ్మికుంట పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వినాయక గార్డెన్స్ లో ఘనంగా జరిగింది.స్నేహానికి ప్రతీకగా అందరూ విద్యార్థులు పెద్దా సంఖ్యలో పాల్గొని అప్పటి స్మృతులను నెమరు వేసుకుంటూ ఎంతో సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామనాథం,వెంకటరమణ, కైలాసం,బొందయ్య,వరదరాజులు, రవీందర్ రెడ్డి, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి,నరసింహరాజు, కాత్యాయని, చంద్రకళ, అటెండర్ అంకుశవలి పాల్గొన్నారు.ఆర్గనైజింగ్ కమిటీ:కుమార్,సోమేష్, ఆసిఫ్, తిరుపతి, వీ అశోక్ నరేందర్, సురేష్, కే రాజిరెడ్డి, జ్యోతి, కవిత, రూప, స్వప్నలు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్..



**జమ్మికుంట, జూన్ 01( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోనీ పలు వార్డులో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించారు.జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తూ,గుండెపోటుతో మృతి చెందిన పూలాల కుమార్ వ్యక్తి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని,అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ తో యుద్ధంలో పాల్గొన్న బిఎస్ఎఫ్ జవాన్ కు ఘన సన్మానం




**రామాయంపేట**
**జూన్ 1 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

రామాయంపేట మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి సంఘం సభ్యులు ఆపరేషన్ సింధూర్ భారత్ పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొన్న బిఎస్ఎఫ్ జవాన్ విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం భగీరథ పల్లి గ్రామానికి చెందిన ఆర్ విజయ్ కుమార్ యుద్ధంలో పాల్గొని ఇంటికి రావడంతో ఆయనను పద్మశాలి భవన్ లో ఎస్సై బాలరాజు, పద్మశాలి సంఘం అధ్యక్షులు మద్దుల రమేష్ చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై బాలరాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి యుద్ధం చేసే అవకాశం రాదని.. కానీ యుద్ధం చేసేవారికి భరోసా కల్పించడం అభినందనీయమని అన్నారు. యువత భారత జవాన్లను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారత దేశ రక్షణలో తాను పాల్గొనడం గర్వకారణంగా భావిస్తున్నారని బిఎస్ఎఫ్ జవాన్ విజయ్ కుమార్ అన్నారు. భారతీయుల ఆశీర్వాదం వల్ల తాము ఆపరేషన్ సింధూర్ సక్సెస్ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మద్దెల రమేష్, మద్దెల సత్యనారాయణ, ఎస్సై బాలరాజు, ఎం.వి మోహన్, బల్ల యాదగిరి, బల్ల సుధాకర్, బల్ల పెద్ద యాదగిరి, వల్లకాటి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

## గణిత ఫోరం చిన్న శంకరంపేట మండల కమిటీ ఏర్పాటు



**చిన్నశంకరంపేట, జూన్ 1**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల గణిత ఫోరం చిన్న శంకరంపేట మండల కమిటీని ఆదివారం పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజు అధ్యక్షుడిగా, మదూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ప్రమోద్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా, సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వై మాధవి ఉపాధ్యక్షులుగా, చిన్న శంకరంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కర్రె పోచయ్య గౌరవ అధ్యక్షులుగా, పలు గ్రామాలకు చెందిన పాఠశాల ఉపాధ్యాయులు కార్యవర్గ సభ్యులుగా నియామకమయ్యారునూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## జగదాంబ మాత సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన మైనంపల్లి..



**రామాయంపేట**
**జూన్ 1 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

రామాయంపేట తండావాసులకు జగదాంబ మాత సేవాలాల్ దేవాలయం నిర్మాణం కొరకు తండా పెద్దలకు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ తరఫున 1 లక్ష రూపాయల నగదును విరాళంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెస్ఎస్ఓ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని తన సొంత డబ్బులతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు, పేద విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు, పేదింటి ఆడపడుచులకు పుస్తె మట్టెలు అందించడం జరిగిందని, ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్ పార్టీ నాయకులు సరాపు యాదగిరి,గజవాడ నాగరాజు,యుగంధర్ రావు ,దేమే యాదగిరి, చింతల యాదగిరి,చింతల స్వామి,దోమకొండ యాదగిరి,వినయ్ సాగర్, మాజీ ఎంపీటీసీ నాగులు,యెనిశెట్టి అశోక్,దారం సంతోష్,విరాట్, విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి వెళ్లిన జిల్లా నాయకులు



**కరీంనగర్, జూన్ 01( మన వార్త ప్రతినిధి):**

హైదరాబాద్ లో జరిగిన బీసీల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ లోనీ బంజారాహిల్స్ లో గల కళింగభవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీ లో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని డిమాండు చేశారు. రాష్ట్రంలో నామినేటెడ్ పదవులలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అవకాశం ఇవ్వాలని కోరారు. జిల్లా, మండల స్థాయిలో బీసీ వాదం బలంగా నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యకుడు గ్రీకు రవీందర్, మోటుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతిక బక్రీద్ పండుగ ఏ.ఐ.ఎం.ఐ.ఎం పట్టణ అధ్యక్షులు ఎం.ఏ. సత్తాం



**జూన్.01.మాన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని ఏ.ఐ ఎం.ఐ.ఎం. పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.సత్తార్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ రోడ్డు వైపు ఉన్న ఏఐఎంఐఎం [illegible] రకాలనిత్యవసరాల సరుకుల పంపిణీకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ఎం.ఏ.సత్తార్ తన సొంత డబ్బుతో నిరుపేద ముస్లింల కోసం బక్రీద్ తోఫా ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని బక్రీద్ పర్వదినమునపురస్కరించుకొని నిరుపేద ముస్లిం కుటుంబాలకు బక్రీద్ పండుగకు నిత్యవసర సరుకుల పంపిణీ చేయడం అలాగే మదర్సా లో విద్యార్థులకు క్రికెట్ కిట్టు లు పంపిణీ చేయడం జరిగిందని ఎంఏ సత్తార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏఐఎంఐఎం పట్టణ అధ్యక్షులు సత్తార్ మాట్లాడుతూ బక్రీద్ మాసంలో కల్వకుర్తి నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా బక్రీద్ పండుగకు కావలసిన నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని అలాగే మదర్సాలో క్రికెట్ కిట్టు ఇవ్వడం జరిగిందని ఆ అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రవుఫ్.మదర్. హుస్సేన్ ఖాన్. కౌసర్. సోఫీ. గఫార్. ఫరీద్. షారుఖాన్. అమీర్ ఖాన్. తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సి.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్ లు పంపిణీ చేసిన
## కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు సుంకిరెడ్డి ,రాఘవేందర్ రెడ్డి



**జూన్ 1 మన వార్తా ప్రతినిధి**
**వెల్దండ,ఆమనగల్,కల్వకుర్తి మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు...**

ప్రభుత్వం మంజూరు చేసిన రూ.6,66,500/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ ల పంపిణీ..కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటనలో బాగంగా బివెల్దండ మండలంలోని తన కార్యాలయంలో ఏర్పాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పలు అనారోగ్య కారణాలతో వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన 22 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయినసుమారురూ.6,66,500(ఆరు లక్షల అరవైఆరువేల ఐదు వందల) విలువైన చెక్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆస్పత్రుల్లో చికిత్స పొందిన నిరుపేదలు ఆర్థికంగా భరోసానిస్తున్నారని,ఇది హర్షించదగ్గవిషయమని,నిరుపేదలకు అండగా ఉంటున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కిఈసందర్భంగాప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు.సిఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులుమాట్లాడుతూముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమకు ఆర్థికంగాఅండగాఉంటూ,ఆస్పత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక కష్టాల్లో తమను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కిప్రత్యేకధన్యవాదాలుతెలియజేశారుఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ లు పంతుల నాయక్,నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకట్ నాయక్,శ్రీను నాయక్,కొండల్ యాదవ్, లక్ష్మణ్,తరుణ్ స్వామి,కృష్ణ యాదవ్ లతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో అభిషేక కార్యక్రమాలు...



**నిజాంపేట జూన్ 1**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేటమండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు వచ్చి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి అంజాగౌడ్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం అయినటువంటి ఎల్లమ్మ తల్లిని చుట్టూ ముట్టు గ్రామ ప్రజలే కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారికి ఒగ్గు కళాకారుల డప్పుచప్పులు,శివసత్తుల పూనకాల మధ్య పట్నాలతో పాటు ధూప దీప నైవేద్యాలు ఓడి బియ్యం,సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. అమ్మవారిని మంగళవారం, గురువారం,ఆదివారం,మూడు వారాలలో అమ్మవారిని దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారన్నారు.


# కర్ణాటకలో భారీ వర్షాలు

## ప్రజలు అతలాకుతలం...




కర్ణాటకలో సాధారణ వర్షపాతం కంటే ఇది 197శాతం ఎక్కువ. భారీవర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా భారీ విధ్వంసం వాటిల్లింది. 71 మంది మృతి, వందలాది ఇళ్లు ధ్వంసం.గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కర్ణాటక వ్యాప్తంగా విధ్వంసం సృష్టించాయి.ఫలితంగా 71 మంది మృతిచెందారు. పిడుగుపాటు కు 48 మంది, చెట్లు కూలిమీదపడి 9మంది, ఇళ్లు కూలిపోవడంతో ఐదుగురు, వరదల్లో గల్లంతయ్యి నలుగురు, కొండచరియలు విరిగిపడటంతో మరో నలుగురు, కరెంట్ షాక్? తో ఒకరు మృతిచెందినట్లు కర్ణాటక ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్?గ్రేషియా ప్రకటించారు సీఎం సిద్దరామయ్య.నైరుతి రుతుపవనాల ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాణనష్టంతో పాటు భారీగా ఆస్తినష్టం సంభవించింది. వర్షాలకు దాదాపు 700కు పైగా పశువులు మృతిచెందినట్లు అధికారులు ప్రకటించారు. వీటిలో 698 కేసులకు పరిహారం పంపిణీ చేసినట్టు తెలిపారు.భారీవర్షాలతో కర్ణాటకలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ ఎత్తున నష్టాన్ని చూశాయి. రాష్ట్రవ్యాప్తంగా 2వేల68 ఇళ్లు ధ్వంసమయ్యాయి. వీటిలో 75 ఇళ్లు పూర్తిగా నేలమట్టం అయ్యాయని అధికారులు తెలిపారు. నష్టం వాటిల్లిన 1926 కుటుంబాలకు ఆర్థిక సాయం అందించామని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది.50వేల ఎకరాల్లో పంటలు నాశనం..భారీ వర్షాలతో కర్ణాటకలో వ్యవసాయం తీవ్రంగా దెబ్బతిన్నది. 15వేల378 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. ఇందులో 11వేల915హెక్టార్లలో వ్యవసాయ పంటలు ,3వేల462 హెక్టార్లలో ఉద్యానవన పంటలు ఉన్నాయి. రైతులకు త్వరితగతిన ఆర్థిక సహాయం అందేలా అధికారులు చర్యలు చేపట్టారు. నష్టపరిహార పోర్టల్‌లో నష్ట వివరాలను అప్‌లోడ్ చేయడం ద్వారా ఆర్థికసాయం చేసేందుకు సిద్దమవుతున్నారు.రిలీఫ్?ఫండ్?..వర్షాలు, వరదల బాధితులకు సాయం అందించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఫండ్స్? సిద్దంగా ఉన్నట్లు ప్రకటించింది. రాష్ట్ర విపత్తు ప్రతిస్పదన నిధి కింద వెయ్యికోట్ల నిధులున్నట్లు తెలిపింది. అత్యవసర సాయం కోసం ఈ నిధులను వాడుకోవాలని జిల్లాల అధికారులను సీఎం సిద్దరామయ్య ఆదేశించారు. పూర్తి వర్షాకాలం రాబోతుంది.. అన్ని జిల్లా యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు.

# పాడేరు 12వ మైలు జూన్ 6న థియేటర్లలోకి...



సత్యం రాజేష్, శ్రవణ్, కాలకేయ ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'పాడేరు 12వ మైలు'. ఎన్.కె దర్శకత్వం వహించారు. గ్రంధి త్రినాథ్ నిర్మాత.సుహాన హీరోయిన్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 6న థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే చిత్రబృందం విశేషాలని పంచుకుంది.ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ తల్లి ఆశీస్సులతో ఈ సినిమాను ముందుకు తీసుకొని వెళుతున్నాం. పొలిమేర , పొలిమేర 2 తరువాత సత్యం రాజేష్ నటించిన పాడేరు 12వ మైలు సినిమా సస్పెన్స, లవ్ ఎలిమెంట్స్ తో రాబోతోందని దర్శకుడు ఎన్.కె చెప్పుకొచ్చారు. హైదరాబాద్, వైజాగ్, పాడేరులో షూటింగ్ జరిగిన ఈ సినిమాకు పీఆర్ సంగీతం అందించారు. నభ మాస్టర్ ఫైట్స్, కళాదర్ నృత్యాలు ఈ సినిమాకు అదనపు ఆకర్షణ కానున్నాయి.

# థగ్ లైఫ్ నుండి నాలుగో పాటను రిలీజ్...




కమల్ హాసన్ హీరోగా మణిరత్నం డైరెక్షన్ లో వస్తున్న థగ్ లైఫ్ జూన్ 5న రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే జోరుగా ప్రమోషన్లు చేస్తున్నారు. తెలుగులో ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా నిర్వహించారు.అలాగే ఇంటర్వ్యూలు, ఈవెంట్లు కండక్ట్ చేస్తున్నారు. ఇందులో శింబు, త్రిష కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గ్యాంగ్ స్టర్ పాత్ర నేపథ్యంలో మూవీని తీస్తున్నట్టు ఇప్పటికే ట్రైలర్ ను బట్టి అర్థమైపోయింది. ఏ.ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే మూడు పాటలు రిలీజ్ చేశారు.తాజాగా విస్వద నాయకా అనే నాలుగో పాటను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ కమల్ హాసన్ పాత్రను హైలెట్ చేసేలా ఉంది. క్యారెక్టర్ వేరియేషన్లను ఈ పాటలో పొందుపరిచారు. అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించగా అలెగ్జాంద్ర జాయ్ పాడింది. కమల్ హాసన్, త్రిష, అభిరామి పాత్రల నడుమ వచ్చే సీన్లకు ఈ పాట ఉంటుందని తెలుస్తోంది. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జయింట్ మూవీస్ నిర్మించిన ఈ మూవీని తెలుగులో సుధాకర్ రెడ్డి విడుదల చేస్తున్నారు. చాలా ఏళ్ల తర్వత కమల్-మణిరత్నం కాంబోలో వస్తున్న మూవీ కావడంలో అంచనాలు బాగానే ఉన్నాయి. పైగా విక్రమ్ తర్వాత అలాంటి పాత్రలో కమల్ కనిపించబోతున్నాడు.

# భైరవం యూనిట్ సక్సెస్ మీట్...




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్,నారా రోహిత్ 'భైరవం'అనే మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు.వరల్డ్ వైడ్ గా అత్యధిక థియేటర్లలో విడుదలైన ఈ మూవీకి విజయ్ కనకమేడల దర్శకత్వం వహించగా శ్రీ సత్య సాయి ఆర్ట్స్ పై కె కె రాధామోహన్అత్యంత భారీ వ్యయంతో నిర్మించాడు. ఇక ఈ మూవీ తొలి రోజు వరల్డ్ వైడ్ గా 3 .60 కోట్ల రూపాయిల గ్రాస్ ని సాధించింది. యుఎస్ లోనే తొలి రోజు యాభై వేల డాలర్స్ కి పైగా వసూలు చేసింది. దీంతో రాబోయే రోజుల్లో ఏ మేర కలెక్షన్స్ వసూలు చేస్తుందనే ఆసక్తి ఏర్పడింది.చిత్ర యూనిట్ అయితే రీసెంట్ గా సక్సెస్ మీట్ నిర్వహించింది. సాయిశ్రీనివాస్, మంచు మనోజ్,నారా రోహిత్ మాట్లాడుతు మూవీని విజయ వంతం చేసిన ప్రేక్షకులకి ధన్యవాదాలు చెప్పారు. అదితి శంకర్ హీరోయిన్ గా చేసిన భైరవంలో సంపత్, దివ్యా పిళ్లై, ఆనంది, అజయ్, శరత్ లోహితస్వ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. శ్రీ చరణ్ పాకాల సంగీత దర్శకుడిగా వ్యవహరించాడు.